క్లుప్తంగా

26న విజయవాడలో కోటి దీపోత్సవం



కోటి దీపోత్సవ కార్యక్రమానికి ఎంపీ శ్రీధర్‌ను ఆహ్వానిస్తున్న వేదకుమారి

దెందులూరు: ఈ నెల 26న విజయవాడ కనక దుర్గమ్మవారి ఆలయంలో కోటిలింగార్చన మహోత్సవానికి ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ హాజరుకావాలని ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి ఆహ్వానించారు. సోమవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రాన్ని ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు అందజేశారు. వైభవంగా నిర్వహించనున్న ఈ కోటి దీపోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారని వేదకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

దెందులూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, పాఠశాల హెచ్ఎం ఎం.వెంకట మధుసూదనరావు అన్నారు. సోమవారం పోతునూరు గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాంబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాలో 50 మంది విద్యార్థులకు బహుమతుల అందజేశారు. సోమవరప్పాడు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి చల్లపల్లి వెంకటేశ్వరరావు, చల్లపల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులకు పంపిణీ చేశారు. సోమవారం సోమవరప్పాడులోని క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను చైర్‌పర్సన్ గిరిజా దేవి, గ్రామ నాయకులు చల్లపల్లి కృష్ణ, అల్లూరి వెంకటేశ్వరరావు, వీఆర్ఓ ప్రసాద్ అందజేశారు.

దేశ అభివృద్ధికి బాలలు, యువత కీలకం

పెదవేగి : దేశం అభివృద్ధికి బాలలు, యువత కీలకమని నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి నెహేమియా అన్నారు. పెదవేగి మండలం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాలలు, యువత పాత్ర అంశంపై అవగాహన ర్యాలీ, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ యువత అందరికీ ఆదర్శంగా నిలవాలని, మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాలలు, యువత పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి రజిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు బి మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

భీమడోలు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలను బహుళార్థక సహకార సంఘాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీబీ జిల్లా సహకార ఆడిట్ అధికారి ఏ.శ్రీనివాస్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను సొసైటీల్లో అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా భీమడోలులో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, సొసైటీ అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, గుండుగొలనులో పర్సన్ ఇంచార్జి ఎం.నరసింహరాజు, పూళ్లలో ఆడిట్ అధికారి ఏ.శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార ఆడిట్ అధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. భీమడోలు సొసైటీ ద్వారా రైతులు అందుతున్న సేవలను సొసైటీ అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్ డీసీఏవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి శ్రీనివాసరావు, ఎండీలు రామిశెట్టి రాంబాబు, వీరవల్లి చిన్నారావు, జిల్లా సహకార వారోత్సవాల ఇన్‌చార్జి ఆర్.శ్రీనివాసరావు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవార్ల వార్షికోత్సవం

భీమడోలు: భీమడోలులో వేంచేసియున్న గ్రామ దేవతల ఆలయాల 15వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. బైపాస్ రోడ్డులో వేంచేసియున్న శ్రీమద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మ, గంగానమ్మ, పోతురాజుల ఆలయాల వార్షికోత్సవ వేడుకలకు మహిళలు కుటుంబ సమేతంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో దేవతామూర్తులకు మహిళలు చలిమిడి, పానకాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసారు. మహిళలకు చీరలు జాకెట్, ముక్కలు, గాజులను ఉచితంగా బహూకరించారు. కమిటీ నిర్వాహకులు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- దోసపాడులో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం దోసపాడులో మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు మహేంద్ర, నల్లమిల్లి లక్ష్మణరావు, రవి, మారయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం, ఏపీ వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తొలుత దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మేనిఫెస్టోలో హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిబద్ధతో కృషి చేసినందునే ప్రజల వద్దకు వెళ్లి మరోసారి వారి మద్దతు ధైర్యంగా కోరుతున్నామన్నారు. నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి సంక్షేమం, గ్రామగ్రామాన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీటీసీ బొమ్మనబోయిన సుమలత, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

‘వాక్ విత్ అంబటి, కొఠారు’కు విశేష స్పందన



వట్లూరు సౌభాగ్య లక్ష్మీ నగర్ నుంచి సీఆర్ఆర్ కాలేజీ వరకు పాదయాత్రగా వస్తున్న ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: రాష్ట్రాభివృద్ధికి యువత ముందుకురావాలని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు పిలుపు నిచ్చారు. పెదపాడు మండలంలోని వట్లూరు సౌభాగ్యలక్ష్మి నగర్ నుంచి సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వరకు విద్యార్థులతో వాక్ విత్ అంబటి రాయుడు, కొఠారు అబ్బయ్యచౌదరి కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, స్థానిక నాయకులతో కలిసి సోమవారం నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్లుకు పైగా నడిచి యువతను ఉత్తేజపరిచారు. అడుగడుగునా విద్యార్థులు అంబటి రాయుడుతో కలిసి సెల్ఫీ తిగేందుకు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు పోటీ పడ్డారు. వట్లూరు సీఆర్ఆర్ మహిళా కళాశాల వద్ద విద్యార్థినులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడ నుంచి సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు మైదానంలో సీఆర్ఆర్ కళాశాల, రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌కు టాస్ వేసారు. అనంతరం ఆయన విద్యార్థులను ద్దేశించి అంబటి రాయుడు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వట్లూరులో నిర్వహించిన రూ.2 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జెడ్పీటీసీ నిట్టా నవలీలాకాంతం, రైస్ మిల్లర్స్ అసోయేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, స్థానిక సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పూజలు



నిడమర్రు: పెదనింద్రకొలను భీమేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: పవిత్ర కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరించుకుని మండలంలోని శివాలయాల్లో వేకువ జామునుంచే ప్రత్యేక అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించారు. పెదనింద్రకొలను స్వయంభూ శ్రీపార్వతి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జెడ్పీటీసీ కోడే కాశి, గ్రామ పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు తదితురులున్నారు. మండలవర్రు ఉమానీలకంఠేశ్వరస్వామికి ఏకా దశ రుద్రాభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

శివాలయాల వద్ద పోటెత్తిన భక్తులు

భీమడోలు: మండలంలోని ప్రసిద్ధి చెందిన భీమడోలులోని శ్రీపార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయం, పోలసానిపల్లిలోని రామలింగేశ్వర స్వామి, గుండుగొలనులోని శ్రీపార్వతీ సమేత భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి, అంబర్‌పేటలోని ఉమారామలింగేశ్వర స్వామి, పూళ్లలోని సకలేశ్వర స్వామి ఆలయాల వద్ద భక్తులు విశేష పాలాభిషేక పూజలు చేసారు. మహిళలు దీపాలు వెగించారు.

భక్తి శ్రద్ధలతో పూజలు

ఉంగుటూరు: ఉంగుటూరు, నారాయనపురం, చేబ్రోలు, గొల్ల గూడెం,రాచూరు. బొమ్మిడి, బాదంపూడి, కై కరం, గొల్లగూడెంలో సోమవారం శివాయాలకు భక్తులు పోటెత్తా రు. స్వామికి భక్తి శ్రద్ధలతో పూజలు చే శా రు. సాయంత్రం ఆకా శ దీపం వెలిగించారు.



భీమడోలు: పార్వతీ సమేత భీమేశ్వర స్వామి

అనఘాష్టమి వ్రతాలు

ఉంగుటూరు: బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శరణాల మాలతీరాణి ఆధ్వర్యంలో సామూహిక అనఘాష్టమి వ్రతాలు నిర్వహించారు. సోమవారం కార్తీకమాసం కావడంతో ఈ వ్రతాలు నిర్వహించారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

పెదవేగి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయసాధన కోసం దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నేతృత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించాలని బాపిరాజు గూడెం గ్రామ నాయకులు వీరమాచినేని నాగబాబు అన్నారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో సచివాలయంలో సోమవారం స్థానిక సచివాలయ సిబ్బందికి, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వలంటీర్ల సేవలు అమోఘమని, భవిష్యత్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను మరింత మందికి లబ్ధిచేకూరేలా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పులిచర్ల నాగరాజు, మార్గని కిషోర్ పాల్గొన్నారు.

పాఠశాల బడ్జెట్ ప్రణాళిక తయారీపై శిక్షణ

నిడమర్రు(గణపవరం): పాఠశాల వార్షిక బడ్జెట్ ప్రణాళికలను ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉన్నందున ఈనెల 25లోగా అన్ని పాఠశాలలు తమ నివేదికలను ఎంఈవో కార్యాలయంలో సమర్పించాలని నిడమర్రు ఎంఈవోలు పుచ్చల శేషు, కె.రాంబాబు అన్నారు. సోమవారం నిడమర్రు ఎంఆర్‌సీ కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు పాఠశాల బడ్జెట్ ప్రణాళికల తయారీపై శిక్షణనిచ్చారు.

పేదల గుండెల్లో కొలువైన సీఎం జగనన్న



ఉంగుటూరు: గోపినాథపట్నంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

నిడమర్రు: సంక్షేమ సారధిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారని అందుకే మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ప్రజలను కోరారు. సోమవారం బావాయిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ఆపార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో సందడిగా సాగింది. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ 53 నెలలుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమంపై ప్రజలకు వివరించారు. దీనిపై ఏర్పాటు చేసిన బోర్డును సత్యకుమార్, ఎంపీడీవో విజయకుమారితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ బావాయిపాలెం పరిధిలో ప్రజల సంక్షేమంతోపాటు అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం రూ.29 కోట్లు నిధులు ఖర్చు చేశామన్నారు. ఇంటింటికీ సత్యకుమార్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పథకాలను వివరించి వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. ముందుగా గ్రామంలోని వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేసి, దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ ముత్యాల పద్మావతి బాలాజీ, ఎంపీటీసీ ముత్యాల సుబ్బలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ బొబ్బిలి వెంకటేశ్వరరావు, ఆర్‌బీకే చైర్మన్ దారాబత్తుల సత్రయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు, వ్యవసాయ సంఘం అధ్యక్షుడు ముత్యాల కనకదుర్గ చినసత్యనారాయణ, పార్టీ నేతలు ముత్యాల మురళి, సంకు పద్మాకర్, వడ్డి నాగ సుబ్బారావు, యాగ్ర వెంకటలక్ష్మి తదితరులున్నారు.



నిడమర్రు: బావాయిపాలెంలో అభివృద్ధిపై ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరిస్తున్న సంకు సత్యకుమార్, ఎంపీడీవో విజయకుమారి

గోపినాథపట్నంలో రూ.27కోట్లతో అభివృద్ధి

ఉంగుటూరు: గోపినాథపట్నం సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమం పథకాలు అమలుకు ప్రభుత్వం రూ.27 కోట్ల నిధులు ఖర్చు చేసినట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు వెల్లడించారు. సోమవారం గోపినాథపట్నంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ అన్ని వర్గల ప్రజలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారని అన్నారు.జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ, ఏఎంసీ మాజీ డైరెక్టరు గంటా లక్ష్మణరావు, నాయకులు పుత్సకాయల భగవాన్‌రాజు, నార్సిన శ్రీనివాసు, దొండపాటి రవిశేఖర్ పాల్గొన్నారు.

అర్హుల ఇంటికే సంక్షేమ లబ్ధి



పెదపాడు: ఏపూరులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్

పెదపాడు: అర్హుల ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఏఎంసీ చైర్ పర్సన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి కొనియాడారు. పెదపాడు మండలంలోని ఏపూరులో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ అమలు చేశారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికలలో వైఎస్సార్ సీపీని ఆదరించాలని ప్రజలను కోరారు. గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీలు బెజవాడ శిరీషా, నాగమల్లేశ్వరరావు, బెజవాడ శేఖర్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులను పరామర్శించి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించిన కామిరెడ్డి నాని

దెందులూరు: దెందులూరు మండలం రామారావుగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుగ్గిరాల పద్మరాజు ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారు నిరాశ్రయులయ్యారు. సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు బాధితులకు ఆర్థిక సాయం అందించామని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పూర్తిగా ఇల్లు దగ్ధం కావడంతో పద్మరాజుకు రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాస్, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, పార్టీ నాయకులు పుల్లా ప్రసాద్, పర్వతనేని రాజు, పేరం రామకృష్ణ, నరేంద్ర, బాజీ, కొత్తపల్లి సుబ్బారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరామవరంలో...

దెందులూరు మండలం శ్రీరామవరంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెనుమాక గోతియ్య ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారిని పరామర్శించి రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని కామిరెడ్డి నాని అందించారు. కార్యక్రమంలో జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలికను వేధిస్తున్న యువకుడికి రిమాండ్

భీమడోలు: బాలికను వేధిస్తున్న ఓ యువకుడ్ని భీమడోలు పోలీసులు అరెస్ట్ చేసారు. అతన్ని సోమవారం భీమడోలు కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారని ఎస్సై చావా సురేష్‌కుమార్ సోమవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పూళ్లకు చెందిన యార్లపాటి సురేంద్ర అదే గ్రామానికి చెందిన బాలికను కాలేజీకి వెళ్లి వస్తున్న సమయంలో వేధిస్తున్నాడు. సురేంద్ర వేధింపులు ఎక్కువ కావడంతో బాలిక కాలేజీకి వెళ్లడం మానేసింది. సురేంద్ర వేధింపులు కొనసాగడం, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో విసిగిపోయిన బాలిక సురేంద్రపై భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హెచ్‌సీ సూరిశెట్టి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం నిందితుడు సురేంద్రను అరెస్ట్ చేసి కోర్టులో హాజరపర్చామని ఎస్సై తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



ఉంగుటూరు: శాఖాగ్రంథాలయంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి



పెదవేగి: గ్రంథాలయంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ, తదితరులు



భీమడోలు: పూళ్లలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

గణపవరం: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని గణపవరం మండల ఉపాధ్యక్షురాలు సలాది దుర్గారత్నకుమారి అన్నారు. సోమవారం గణపవరం శాఖాగ్రంథాలయం వద్ద గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిప్పర శాఖా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకర శ్యాంసన్ వివిధ రకాల పోటీల్లో విజేతలకు మెడల్స్, బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథపాలకులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి

ఉంగుటూరు: గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఉంగుటూరు శాఖాగ్రంథాలయం నిర్వహించిన వారోత్సవాల ముగింపు సమావేశంలో ఎంపీపీ పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలను అభినందించారు. జిల్లా వీవర్సు అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యానారాయణ, మాజీ సర్పంచి పెనుగొండ సూర్యచంద్రరావు, జెడ్పీ హైస్కూలు హెచ్ఎంలు గిరిజా, ఎంబీ నారాయణ, పెద్దిరాజు, హరికృష్ణ, శివయ్య పాల్గొన్నారు. గ్రంథపాలకుడు సీహెచ్ గంగాధరరావు ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందించారు.

విజ్ఞాన గనులు గ్రంథాలయాలు

భీమడోలు: విజ్ఞాన గనులు గ్రంథాలయాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. పూళ్ల తోట వెంకట్రామయ్య మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో ముగింపు సభ, బహుమతి ప్రదానోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షత వహించారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటకృష్ణారావు, వార్డు సభ్యుడు యాసా వెంకట్రామయ్య, ఇజ్రేయల్, పెద్దలు దాసరి మంగయ్య, మాజీ మండల మానవత అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, మండల సాగు సలహా కమిటీ సభ్యుడు కేతినీడి విశ్వేశ్వరరావు, అభివృద్ధి కమిటీ సభ్యుడు వీవీ ప్రభాకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గుండుగొలను శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. గ్రంథపాలకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవం, ముగింపు సభకు సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్‌కుమార్ అధ్యక్షత వహించారు. వార్డు సభ్యులు బోద వరలక్ష్మీ, ముత్యాల బేజి సరోసి, దాసరి దుర్గప్రసాద్, హెచ్ఎంలు పాశం పాండురంగరావు, నిర్మలాకుమారి, పెద్దలు పాదిలాపు వెంకట్రావు, ముత్యాల నరసింహమూర్తి, కెల్లా కనకరావు, గేదెల శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

పెదవేగి : నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. పెదవేగి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ తాతా శ్రీరామమూర్తి, కంచన మోహన్‌రావు, గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన వారోత్సవాల ముగింపు సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు.

నేడు నియోజకవర్గ ఎన్నికల సమావేశం

దెందులూరు: దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు దెందులూరు నియోజకవర్గ ఎన్నికల సమావేశం నిర్వహించనున్నట్టు తహసీల్దార్ నాంచారయ్య తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు, అన్ని పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

విష్ణాలయాల్లో ఆకాశ దీపారాధన

దెందులూరు: గ్రామంలోని విష్ణాలయంలో ఈనెల 24న తెల్లవారుజాము నుంచి ఉదయం 11.30 గంటల వరకు సామూహికంగా సాలగ్రామ పూజలు, ఆకాశ దీపారాధన నిర్వహిస్తా మని అర్చకులు మంగళవారం తెలిపారు. 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా రాత్రి 7 గంటలకు దీపోత్సవం, డిసెంబర్ 8న సాయంత్రం 5.30 శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతా లు, డిసెంబర్ 9న తులసీ దామోదర పూజ, గోపూజ నిర్వహిస్తామని వారు తెలిపారు.